స్కెచ్ :

"వెన్నెలలో వన్నెల స్వప్నం"

రచన: శ్రీ తంగిరాల

శరత్పూర్ణిమ పుచ్చపువ్వులావుంది వెన్నెల....

పిండి ఆరబోసినట్లుంది వెన్నెల ... పాలసముద్రం పొంగినట్లుంది వెన్నెల "శారద రాత్రుల జ్జ్వల లనత్తర తారక హారపంక్తులకు చాయ తరంబులయ్యె" ఆహా! ఏమి వర్ణించావయ్యా మహానుభావా!!

రం డా బా మీ ద వెల్లకిలా పడుకున్నాను .. చూపులు వేలాడిచుక్కల్ని చుట్టుకుంటున్నాయి

దూదిపింజల్లాంటి మేఘాల్ని దూసుకుంటున్నాయి

చంద్రబింబంలోకి చొచ్చుకుంటున్నాయి... ...

'X గారికి' కన్నులు ఎంతదగ్గర్నించి చుక్కలరేడును వెక్కిరించాయో గదా!!

మనసు మత్తుగా ఊహిస్తోంది .....

వెన్నెల కనురెప్పల్ని బరువెక్కిస్తోంది ..

మగతగా నిద్రపడుతోంది

చిత్రమైన కల వచ్చింది....

చిలకలా ఎగిరి వచ్చింది

చిక్కని వన్నెల చిమ్ముకుంటూ వచ్చింది....

* * *

"తెలుపు"

ప్రభుత్వంవారు ప్రత్యేక శ్రద్ధతో నిర్మించిన బ్రహ్మాండమయిన భవనం స్వర్గంలో దేవేంద్రభవనాన్ని తలదన్నే భవనం. దానిచుట్టూ రమణీయమైన వనం పూలతోటనందనవనం ఆ వనానికి ప్రత్యేకంగా పడినుంది తోటమాలలు రంగురంగుల దీపాలు, లతాగృహాలు, చిమ్మనగ్రోవులు!! సౌధంలో ప్రతీ గదిలో అత్యాధునిక సౌకర్యాలు గజానికొక సేవకుడు ఆ మహాభవనంలోని మనుష్యులకీ, పెంపుడుకుక్కలకీ, చుట్టూవున్న పెంపుడుకుక్కలకీ, రంగుదీపాలకీ రాత్రింబవళ్లు రక్షకభటవర్గాల పహారా!

ఈ భవనం కేవలం వర్షాకాలం మూడు నెలలకీ వాసయోగ్యం కేవలం కాలానికి వేరే ఇంకోచోట ఇంకో భవనం! శీతకాలానికి మరోచోట మరో భవనం!! అప్పుడప్పుడు విశ్రాంతి కోసం కిమ్లాతోనూ, దార్జిలింగ్‌లోనూ, ఊటీలోనూ ఉన్నాయిక్కన్నీ కవలలు!!

తండ్రి - గవర్నరు. ప్రధానమంత్రికి తడిభుజం. కాబినెట్‌కి ప్రాణతుల్యం మినిస్టర్లందరికీ తలలో నాలుక!!

పెద్దకొడుకు- పదిహేనేళ్ళప్పుడే విదేశాలకు ఎగిరిపోయాడు కేంబ్రిడ్జ్‌లో అనర్హ్సు, కాలిఫోర్నియాలో రిసెర్చి, విదేశాన్లో డాక్టరేటు సంపాదించాడు. స్వదేశంలో అయిన కోసం విశ్వవిద్యాలయంలో వైస్ ఛాన్సలర్ పీఠం ఖాళీ చేయించి ఉంచారు"

చిన్న కొడుకు- స్వదేశీ డిగ్రీతోటే విదేశంలో రాయబారి అయ్యాడు

కూతురు మెడిసిన్‌లో పెద్ద డిగ్రీ తీసుకొంది ఇంకా పెద్ద డిగ్రీ కోసం అమెరికా వెళ్ళింది-!!

ఆ సంసారికి -

ఒంటినిండాకీర్తి! ఇంటినిండాకీర్తి! దేశంలో కీర్తి! విదేశంలో కీర్తి! తెల్లనికీర్తి! కొంగరెక్కల్లాంటి కీర్తి! కరత్పూర్ణిరు కంటికీర్తి .. !!

* * *

"పసుపు"

ఢిల్లీలో రెండు మేడలు; బొంబాయిలో మూడు మేడలు, మద్రాసులో నాలుగు మేడలు, రెండు షుగర్ ఫ్యాక్టరీలు, ఒక గ్లాస్ ఫ్యాక్టరీ- రకరకాలవి పది కార్లు!!

తండ్రి- కోటీశ్వరుడు ప్రభుత్వానికి మూలస్తంభం! మినిస్టర్లకీ, సెక్రటరీలకీ ముక్కులకు బంగారు త్రాళ్ళు వేశాడు! తలచుకొంటే ప్రభుత్వాన్ని, మంత్రుల్ని తలక్రిందులు చేసి 'తోలుబొమ్మల్లా ఆడించగలడు. ప్రతీ సంవత్సరం ఎన్నికల్లో ఆదాయపు పన్ను రెండు కోట్లు!!

కొడుకు కాలేజు సినీమా సంస్థలకు ప్రొడ్యూసర్! పెద్దకూతురు ఫైనాన్సు బాయింట్ సెక్రటరీకిచ్చి పెళ్ళిచేశాడు చిన్నకూతురు గవర్నరుగారి పెద్ద కొడుకు.

పట్టు పరుపుల జీవితం....

పనిచేయకుండా భుజించే జీవితం

సమస్యలు, సందేహాలంలేని జీవితం

హాయిగా సాగిపోయే జీవితం

పచ్చని జీవితం!!

* * *

"ఆకుపచ్చ"

ప్రస్తుతం రాష్ట్రంలో పురాతనకాలపు మేడ వనకాల పెద్ద మండుటాకులిలి ఒకవైపున రెండు దూళ్ళసాలలు. ఇంకోవైపున కాలుగు ధాన్యపు గాదెలు.

తూర్పు ఉత్తరాన మండే ఎర్రగాలు మాగాణిభూమి. దక్షిణాన పాతికరాల మెట్టు. తూర్పున పది ఎకరాల మామిడితోట పడమర పదిహేను ఎకరాల కొబ్బరితోట.

చిన్న పెద్దా - మొత్తం ముప్పై మంది పాలేళ్ళు, పది జతల ఎడ్లు పిడు జతల మైనూరెడ్లు పదిహేను ఆవులు. పాతిక గేదెలు

తండ్రి - గ్రామ మునసబు. పేరు బడ్డ పెద్దతంబరి. దేవాలయ ధర్మకర్త చేతికి ఎముక లేదు. పేదవాళ్ళు పెళ్ళి చేసుకొంటామంటే ధాన్యం బస్తా యిస్తాడు గుడిసె వేసుకొంటామంటే రెండు తాడిచెట్లు కొట్టిస్తాడు బ్రాహ్మణుల ఇళ్ళకి పోటుకూర, గోంగూర పంపిస్తాడు. చంటి పిల్లలకి ఆవుపాలు పోయిస్తాడు. గుళ్ళో పురాణం చెప్పిస్తాడు...

పెద్దకొడుకు పంచాయితీ బోర్డు ప్రెసిడెంటు చిన్నకొడుక్కి పట్టణంలో చదువు పెద్దకూతుర్ని క్లీడియకిచ్చి, చిన్న కూతుర్ని డాక్టరుకిచ్చి పెళ్ళిళ్లు చేశాడు ...

చల్లని సంసారం....

మంచుకణంలాంటి, కొబ్బరినీళ్ళలాంటి స్వచ్ఛమైన జీవితం

నిత్యకల్యాణం....పచ్చతోరణం ..

* * *

"ఎరుపు"

పట్టణంలో గదిలో పెట్టేలాంటి అద్దెకొంప! ఇంటిచుట్టూ కుళ్ళు కంపు అంగుళం పొడుగుండే దోమలు! ప్రక్కవాటాలో మకుడిశోగులు సూర్యచంద్రుల్ని వర్షాన్ని ఆపడానికి ఏ మాత్రం ఇష్టంలేని ఉదారమైన ఇంటి కప్పు!! ముసలి తండ్రి, ముసలి తల్లి, కనూ, పెళ్లాం, కొడుకులూ, కూతుళ్ళూ, చెంబులూ, గిన్నెలూ, ఆవకాయ జాడీలు, బట్టలూ, దడ్డాలు, పెట్టెలూ, ముసలి సైకిలూ- అందరూ కలసి ముచ్చటగా మూడు గదుల్లో, పర్మనెంటుగా కాలక్షేపం చేస్తారు!!

ఆ సంసారి సెకండరీగ్రేడు టీచరు బిడుగురు పెంగపిల్లలు అరుగురు ఆడపిల్లలు ... మళ్లీ పెళ్లాం గర్భిణి!! తల్లికి క్షయదగ్గు, తండ్రికి పక్షవాతం!

మూడు సార్లు మెట్రిక్ తప్పి కోపటి గురుస్తాగా మారిన పెద్ద కొడుకు!! పైపు, పార్టుహేండ్ నేర్చుకొంటున్న చిన్నకొడుకు పేకాట, సినీమాలు జోరుగా సాగించే బుల్లి కొడుకు, ఇంట్లో ఒకటి రెండూ వుంటే ఎత్తుకు పోయే చిట్టికొడుకు!!

ఆకలి కేకల పెద్దమ్మాయీ, కాలు నేల్లక్రికం చిన్నమ్మాయీ పువ్వులమ్మేస్తారు. కన్నతల్లికి గుండెలమీద రగిలే కుంపట్లుగా తయారయ్యారు!! పోకిరీమాకల పంకర చూపులు తగులకిటికీలగుండా ప్రసరించకుండా అడ్డాన్నిలా కాచుకుంటోంది కన్నతల్లి!! కూతుళ్ళకి పెళ్ళిళ్ళు చేసేభారం మాత్రం భగవంతుడి మీద భారేశాడు అనుసారి! పాపం, ఆ భగవంతుడికింతకంటే తీరుబడే కాలేదు. !!

కాలగుపేల అప్పు, ప్రతిరాత్రీ నల్లగా దెయ్యంలా కలలో కనబడుతుంది, సంసారికి "

పొలదబ్బాళరీదు కోజు కోజుకీ పెరిగిపోతోంది

భార్య క్షణ క్షణం చిక్కి శల్యమైపోతోంది

ఎన్నో సమస్యలు! ఎన్నెన్నో సందేహాలు!!

సమాధానాలు దొరకని ఎన్నెన్నో ప్రశ్నలు!!

బాధల జ్వాలలతోనలసల గ్రాగే జీవితం !!

క్షయారోగి నెత్తుటి కక్కుకాంటి ఎర్రనిజీవితం !!

* * *

"నలుపు"

చీకటియట పూరిగుడిసె. చుట్టూ చీకటి ...చిక్కని చీకటి! కాటుకలాంటి చీకటి! కెనకామందూ ముసికినుంటలు! కీచురాళ్ల మూలుగు, బోదురు కప్పల గోల !!

ఏమీ పనిలేదు ఆకలికి ఎప్పుడేకాలూలిపనికి పడకాడు. అప్పు డప్పుడు కలాలు మెస్తాడు రూపాయి దొరికితేచాలు, ఆరా జు కేంద్రుడితేనా!

పొలాలు బీడీకట్టకిస్తాడు, ఇంకోపొలాలు సారాయిశాణంలో 'ఒక గ్లాసు'కిస్తాడు, మిగిలిన అర్థరూపాయీ సుఖరోగాలు పంచిపెట్టేరంగ సాని 'చిరునవ్వు' కిస్తాడు!!

పెళ్లీ లేదు, పెళ్ళాం లేదు' ఎవరెనో, ఎక్కణ్ణుంచో తీసుకొచ్చాడు గంపెడు పిల్లల్ని కన్నాడు దొంగతనం చేసి జాలుగైదుసార్లు జైలుకి వెళ్లాడు

కడుపు నిండా తిండిలేదు, ఒంటి నిండా బట్టలేదు ముసికి కారుతూ వుంటారు పిల్లలు!! పట్లు కంపు కొట్టే గుడ్డ తేలికల కట్టుకుంటారు.

ఆమె అందరి ఇళ్ళలోనూ అంట్లు తోముతుంది. ఎల్లమ్మ, పుల్లమ్మ గజగజా వణకుతూన్న నేను....!!

"అమ్మగారియిళ్ళు ధర్మలోగిళ్ళు!" డూ-డూడూ-బసవన్నా!!



— చిత్రకారుడు.—వెల్లటూరి పూర్ణానందశర్మ

ఒకే చక్కటి కళా రూపం

'ఛాయానాటిక'

శ్రీ టి. రామచంద్రరావు

సంక్రాంతిపండుగ - చలిరోజులు- చలిమంటలు - తప్పనూర్పిళ్ళు - హరిదాసుల భక్తికీర్తనలు - ఇంటిముందర గొబ్బిళ్ళు - పెద్దపెద్ద ముగ్గులు, కొత్త అల్లుళ్లునూ, బావుళ్ళనూ ఇండ్లకు తోడ్కొని తెచ్చుకోవడం, ఇండ్లకు వున్నం, రంగులు పూయడం - యిదీ నేటి గ్రామీణ వాతావరణం. ఆడపిల్లలు బొమ్మలకొలువుపెట్టి సంబరపడే రోజులు కొత్తధాన్యం యింటికి రావడం, ఆ 'ధాన్యలక్ష్మి' తో 'ధనలక్ష్మి' అవతరించడం, అంతా ఒకరకొత్త వాతావరణం ఈ సంక్రాంతి పండుగకు గ్రామస్థులంతా ఆలమరకొంటుంది అదికరకు పుట్టా, లేకపోయినా, పట్టులన్నా - ఏదో ఒకవిధంగా ఉన్నదానిలోనే ఈ పండుగ జేసికొని ఆనందపడటం రివాజుపోయింది మన ప్రజలకు. ఇదివరకటి రోజుల్లో అయితే యీ సంక్రాంతి కాలంలో రాత్రి శృంగారపురాణం, బుర్రకథలు చెప్పించుకోవడం, పిధిభాగవతాలు, తోలుబొమ్మలాటలు ఆడించుకోవడం జనసమూహాలుండేది పురాణం, బుర్రకథలు వినడానికి, పిధిభాగవతాలు చూడటానికి ఈ రోజుల్లో కొంతవరకు అవకాశమున్నప్పటికీ ప్రాచీన కళారూపమైన 'తోలుబొమ్మలాట' ఈ రోజుల్లో చూద్దామన్నా కనబడటం లేదు సినిమాసంగం అభివృద్ధి కారణముచేత గ్రామీణ ప్రజలకు పౌరాణిక యితివృత్తాలను చక్కటి నేటి తెలుగైన గ్రామీణ తెల్లటితెరపైన ఆడించేకళారూపాలు ముఖ్యంగా మూడురకాలున్నాయి. అవి (1) తోలుబొమ్మలాట, (2) ఛాయానాటిక; (3) నీడలాట లేక ఛాయాద్రవ్య లేక ఛాయారూపకళ.

తోలుబొమ్మలాట

భాషలో చెప్పకలిగే 'తోలుబొమ్మలాట'లు వేరులేవు. 'తోలుబొమ్మలాట' అంటే యిప్పటి కాలకాలికలకు తెలియదేప్పాల్సి వస్తుంటేమోకాని, ఇంతకుముందు తరాలవారికి కళారూపం బాగా పరిచయమయింది! 'తోలుబొమ్మల ఆడించడం' వేరో ఒక కళ అనిరకళ కృషి చేస్తున్నారు ఈ వ్యాసంలో 'ఛాయానాటిక'ను గురించి చర్చించుట జరిగింది.

ఛాయానాటిక

తెల్లటి తెరపైనకళ నేపథ్యంనుండి వచ్చే సంభాషణలకు, గేయాలకు అనుగుణంగా మనుషులు ఆడుచున్నప్పుడు ఆ వ్యక్తుల వెనుకనుండికచ్చు వెలుతురుకు, ఆ వ్యక్తుల నీడలు తెరపైబడతాయి. ఈ విధమైన కళే ఛాయా నాటిక (షాడోప్లే) అని పరిగణింపబడుతోంది. ఇదే కళను ప్రఖ్యాత కళాకారుడు శ్రీ ఉదయశంకర్ సమీనయంత్ర పరికరాలతో అత్యున్నత స్థాయికి తీసికొని వెళ్లాడు. 'గాజులీల', 'భగవాన్‌బుద్ధ' అనే ఛాయా నాటికలను శ్రీ ఉదయశంకర్ తన ఆంధ్రదేశ పర్యటనలో ముఖ్యపట్టణాలలో ప్రదర్శించారు ఆ విధంగా ఆంధ్రులు 'ఛాయానాటిక' కళను అర్థం చేసికొని, ఆనందించడానికి శ్రీ ఉదయశంకర్ బృందం వారు అవకాశం కల్పించారు.

ఉదయశంకర్‌కుముందు 'ఛాయానాటికల'ను మన ఆంధ్రదేశంలో యిదివరకు ఎవరూ ప్రదర్శించలేదా! అనే సందేహము కలగవచ్చు! ఏదోకాలేజీ ఉత్సవ కార్యక్రమాల్లో పది, లేక పదిహేను నిమిషాలసేపు చిన్న చిన్న ఛాయా నాటికలను ప్రదర్శించడం మనకు స్వాతంత్ర్యం రాకమునుపు జరుగుతూ ఉండేవి. నాటకాలు, నాటికలంత పద్ధతిలోనే ఒక నటబృందం ఈ ఛాయా నాటికలను ప్రదర్శించిన వారెవరూ అంతకుముందు తెరనే చెప్పకోవాలి. 1947 సంవత్సరం భారత దేశం స్వతంత్రం అయింది. అట్టి స్వతంత్రదినోత్సవ సందర్భంలో - బాపట్ల ప్రజానాట్యమండలివారు భారతదేశ స్వాతంత్ర్యోద్యమాన్ని వివరిస్తూ 'ఇదీ మన దేశం' అను ఛాయానాటికను కడు రమ్యంగా ప్రదర్శించారు. ఇదే ఛాయా నాటికను బాపట్ల వ్యవసాయ కళాశాలా విద్యార్థి బృందంవారు పలాది ప్రజలమందు ప్రదర్శించారు. బాపట్ల ప్రజానాట్యమండలివారు గుంటూరు, నెల్లూరు జిల్లాలలో ఈ ఛాయానాటికను అనేక కేంద్రాలలో ప్రదర్శించి ప్రేక్షకుల మన్ననలను పొందారు

బాపట్ల ప్రజానాట్యమండలివారే శ్రీ మురళీధర్ ఆధ్వర్యాన మరో రెండు క్రొత్త ఛాయానాటికలను 'వీర తెలంగాణా', 'రత్నగర్భ' అనువాటిని ప్రదర్శించి మెప్పుపొందారు. రజాకార్ల దౌష్ట్యాలను ఎదుర్కొంటూ తెలంగాణా ప్రజలు సాగించిన వీరోచిత పోరాట యితివృత్తంగలది 'వీర తెలంగాణా' అనే ఛాయా నాటిక. రాయలేలిన రత్నగర్భ రాయలనీడ కరువుకాటకాలకు ఆహుతిఅయినప్పుడు, ఆ కరువుకాటకాలను స్పష్టంగా చూపించి ప్రజలను జాగ్రత్త పరాయణులనుచేయటం ఉద్దేశించ కలిగింది 'రత్నగర్భ' అనే ఛాయా నాటిక. బాపట్ల ప్రజానాట్యమండలివారు యీ ఛాయానాటికలను ప్రదర్శించడంలో మొదటినుండీ సఫలీకృతులే దానికి దర్శకత్వం వహించినవారు శ్రీ ఎం బి శ్రీనివాసన్ అను తమిళ సోదరుడు. కృష్ణాజిల్లా ప్రజానాట్యమండలివారు ఈ 'ఛాయా నాటిక' కళను - బాపట్ల ప్రజానాట్యమండలివారి దగ్గర నేర్చుకొని, శ్రీ కోగంటి గోపాలకృష్ణయ్యగారిదర్శకత్వానవిజయవాడ, నందిగామ మొదలగు కేంద్రాలలో ప్రదర్శించి ప్రేక్షకుల మన్ననలను పొందారు నిజంగా యీ మారిన కళారూపం ప్రజల్లో ఎంతో సంచలనం కలిగించింది అ రోజులల్లో.

శ్రీ రామచంద్ర కాళ్యప్ గారి ఆధ్వర్యాన బాపట్లజాతీయకళామండలివారు విజయనగర సామ్రాజ్య వైభవాన్ని తెలిపే చారిత్రాత్మక ఛాయా నాటికను ("వేస్సిఆఫ్ బాంబే") "బాంబే వెలుగు" అనే దాన్ని 1958 లో బాపట్లలో ప్రదర్శించారు కాని, ఛాయా నాటికను యితర కేంద్రాలలో ప్రదర్శించలేకపోయారు ఎందు చేతనో! ఆ తరువాత ఆంధ్రనాటక కళా పరిషత్తు సభలలో 'ఒకటీ, అరా' ఛాయానాటికలు అప్పుడప్పుడూ ప్రదర్శింపబడటం జరిగింది. అలాగే కొన్ని కళాశాలల వార్షికోత్సవాల సమయాలలో విద్యార్థులు అడపాదడపా ఛాయానాటికలను ప్రదర్శిస్తున్నారు ఆ తర్వాత గుంటూరు జిల్లాలో శ్రీ బొల్లిముంత శివరామకృష్ణగారి దర్శకత్వాన కొన్ని ఛాయానాటికలు యువజన మహాసభల సందర్భాలలో ప్రదర్శించడం జరిగింది.

ఆంధ్రరాష్ట్ర అవతరణ శ్రీ పొట్టి శ్రీరాముల నిర్యాణంతో జరిగిందికదా! 1958 సంవత్సరం, ఆంధ్రరాష్ట్ర అవతరణోత్సవ సందర్భంలో "అమర జ్యోతి" అనే ఛాయానాటికను కైలూరు ప్రజానాట్యమండలివారు ప్రదర్శించారు. శ్రీ పొట్టి శ్రీరాముల అమర త్యాగాన్ని, ఆంధ్రుల అమరత్వ పోరాటాన్ని ఈ ఛాయానాటిక ప్రతిబింబింపచేసింది. ఇక ఆ తర్వాత మన ఆంధ్రదేశంలో ఛాయానాటికలు - అంత ఉత్సాహంతో ప్రదర్శించిన వివరము మెక్కడా కానబడచ్చుట లేదు.

'ఛాయానాటిక'ను ప్రదర్శించడానికి ముఖ్యంగా ఒక పెద్ద తెల్లటితెర (తోలుబొమ్మలాట కుపయోగించు నట్టిది) కెట్రోమాక్సులైటు, దూరక్రమణ యంత్రం (మైక్ పీర్సాటు), 'మేజిక్ లాంతరు' గనుక ఉంటే ఛాయానాటికను మరింత ఉత్కృష్టంగా ప్రదర్శించవచ్చు!

'ఛాయానాటిక' కళను సంగీత సాహిత్య అభిమానులు ప్రోత్సహించాలి. అందుకుగాను మన ఆంధ్ర కళాకారులలో ఒకరిద్దరికి శ్రీఉదయశంకర్ వద్దశిక్షణ యిప్పించాలి అలాగే ఆంధ్ర నాటక కళాపరిషత్తువారు - నాటికలు, నాటకాలలోనే గాకుండా ఛాయానాటికల ప్రదర్శనలో కూడా పోటీలు నిర్వహించి- ఉత్తమ ప్రదర్శనకు, ఉత్తమ రచనకు, ఉత్తమ దర్శకత్వానికి బహుమతులు నీయాలి. అలాగే యీ విషయంలో పరిశోధనలు చేసేవారికి

(మిగతా 8 వ పేజీలో)

'రామ్-రహీం'—ఛాయానాటిక



మతద్వేషంతో బాల్య స్నేహితుని చంపడానికుద్యమించి సోదరి బోధతో విరమించి పశ్చాత్తాపుడవుతున్న హిందూ యువకుడు, అతన్ని సముదాయించుచున్న సోదరి

దానం చేసిన చిమ్మగు చీరల కట్టుకుంటుంది

పెద్దోడు ఖాఫీహోటల్లో కప్పులు కడుగుతాడు ...

చిన్నోడు సైకిల్ పాపులోవుంటాడు

బుల్లోడు బుక్‌పూట్ అమ్ముతాడు

పెద్దకూతురు వ్యభిచరిస్తుంది—

చిన్నకూతురు ఎవడితోనో లేచిపోయింది—

రోగం కొట్టా వస్తే, చిక్కులేని కుక్కల్లా చచ్చిపోతారు ...

గంజినీళ్ళ జీవితం! కారునల్ల జీవితం! ఎండిన జీవితం! ఎడారిలాంటిజీవితం! తారులాంటి, మసిలాంటి, నుసిలాంటి, స్మశానంలాంటి జీవితం!! వల్లని జీవితం .!!

* * *

చిక్కని కల చితికిపోయింది

చక్కని కల చెదిరిపోయింది

చిలుక పిల్ల ఎగిరిపోయింది.....

పంచ రంగుల కల పగిలి పోయింది !!

* * *

చురచురా చూస్తున్న చుక్కలు ..

చుక్కలలో చిక్కుకొన్న చంద్రుడు-

నున్నం కక్కుతూన్న చంద్రుడు ..!!

వెలవెలపోయిన వెన్నెలలో

వెక్కి-వెక్కి ఏడుస్తూన్న వెన్నెలలో

వెన్నెల నున్నంలో-వెల్లబుర్దలో-

కుత్తుకవరకూ కూరుకుపోయిన దాహా!!

* * *

చీటుఖానారిన బోడి దాహాపీపుమీద

భయంతో ముడుచుకున్న నేను

ముంచుసారాయిత్రాగి మత్తిల్లినదాహా మీద

కారికళ్ళు తేలుచుకున్న నేను-

గజగజా వణకుతూన్న నేను....!!

Establish Latest Profitable
SMALL SCALE INDUSTRY
Eighth Revised and Enlarged Edition of
'LATEST COTTAGE INDUSTRY' (English)
book is on sale which consists of informations at full length of Small and Moderate Industries, Aid from the Govt for getting Raw Materials and Machinery on Hire/Purchase basis with Sources of Raw Meterials & Machinery Import of Goods from Foreign countries and full Description of Export Business
Pages: 728 About 300 Illustrations
Price Rs 12 Postage Re 1-50 nP Extra
COTTAGE INDUSTRY
(VE-29) P B 1262, Near Redfort,
Behind Recruiting Office Jamuna Road Delhi-6
Phone: 229835

పాపాయి పండుగ వేడుక

సంక్రాంతి పండుగని
చక్కగా జడయల్లి
క్రొత్త బట్టలు నాన్న
కొనితెచ్చి నలివేసి,
పూవులో తేనెవలె
పొంగిపోయే మనసు
ఉప్పొంగి పోవంగ
ఊరు బాలల చేరి
వాడవాడలలోని
వేడుకలు తిలకించ
పట్టపగ్గాల్లేక
పరుగెత్తి పోతుంది.

చిన్ని ముచ్చటలెన్నో
చెప్పకొని యిలుజేరి
నన్ను జూచీపాప
కన్న వింతలనెల్ల
కథవోలె కమ్మగా
అతికించి చెబుతుంది
కవితలల్లే మహా
కవివోలె చెబుతుంది
మల్లెపూవువంటి
మనసైన పాపాయి
మా కంటిలో పాప
మా యింటి పాప.

గంతులేయుచు, పూల
బంతులాడుచు, ముద్దు
పలుకులలొ ముత్యాల
నొలికించు చిన్నారి
పాలబుగ్గల పసిడి
పాపలున్నా యిల్లు
సంక్రాంతి పండుగకు
స్వర్గమైదీపించు

— శ్రీ వీరబత్తిని శ్రీశైలం

RONUK
RESISTANCE BOARDS
FROM 10 AMPS TO 1000 AMPS
RONUK INDUSTRIES LTD.
11A, WORLI SEA FACE
BOMBAY-18
GRAM: RONUKIND TEL 63550
RPC 487/61

సగం ధరకంటే తక్కువ
15 రోజులవరకే
10 సంవత్సరములు గ్యారంటి
స్విస్ మేడ్
వాటర్-ప్రూఫ్
జ్యూయెల్ క్రోమ రు 24.38
జ్యూయెల్ రోల్డ్ గోల్డు ,, 34.43
15 జ్యూయెల్ క్రోమ ,, 30.48
15 జ్యూయెల్ రోల్డ్ గోల్డు ,, 35.53
విరుగని మెయిన్ స్ప్రింగుతో
17 జ్యూయెల్ క్రోమ రు 40.58
17 జ్యూయెల్ రోల్డ్ గోల్డు ,, 40.63
21 జ్యూయెల్ క్రోమ ,, 50.68
21 జ్యూయెల్ రోల్డ్ గోల్డు ,, 50.73
విరుగని మెయిన్ స్ప్రింగుతో
17 జ్యూయెల్ క్రోమ క్యాలెండర్ రు 40.65
17 జ్యూయెల్ రోల్డ్ గోల్డు క్యాలెండర్ ,, 50.70
21 జ్యూయెల్ క్రోమ క్యాలెండర్ ,, 50.75
21 జ్యూయెల్ రోల్డ్ గోల్డు క్యాలెండర్ ,, 60.80
పైజు 10½ పోస్టేజి రు 2/-
ASHOK WATCH HOUSE
1/5 BANAJI STREET BOMBAY
TEL

శ్రీ సూర్య ఆయుర్వేదనిలయంవారు సమర్పించు సంక్రాంతి శుభాకాంక్షలు
SAH
సర్వజనప్రియమైన గోపు రామందులు
మచ్చలు, మేహపొడలు, కుష్ఠువ్యాధులకు
రుజహరి
మేహమచ్చలు (ప్రారంభస్థితి)
రుజధ్వంసి
మేహపొడలు (ముదిరినస్థితి)
యోగరత్న
మచ్చలు మొదలు ముదిరినకుష్ఠు వ్యాధులవరకు గొప్పగా పనిచేయును
శ్రీ సూర్య ఆయుర్వేదనిలయం, పిఠాపురం
ఆంధ్రప్రదేశమునందలి ముఖ్య కేంద్రములలోనూ మా బ్రాంచీలు, ఏజెన్సీలు కలవు

తల నొప్పిగా ఉందా?
రవ్వంత
అమృతాంజనము
రాయండి
నిమిషంలో నొప్పి తగ్గుతుంది
జలుబూ జ్వరాలూ ఒళ్లు నొప్పులు — వీటన్నిటికీ అమృతాంజనం ఉపయోగించండి మీ కుటుంబానికది శ్రీరామరక్ష నొప్పి కలిగినప్పుడు ఒక్క పిసరు రాస్తే చాలు ఇంట్లో ఒక్క పీసా ఉంటే నెలల తరబడి అటిపస్తుంది.
AMRUTANJAN
Pain Balm
అమృతాంజన్ లిమిటెడ్, మద్రాసు 4
బొంబాయి 1, కలకత్తా 1 న్యూఢిల్లీ 1
WT AM 1424